


ఆర్ఎంపీలకు అండ ఎప్పుడో?

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103


సంపుటి - 3 సంచిక -69 గురువారం13 ఆగస్టు 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

**అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది**

**జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు**




**న్యూఢిల్లీఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్నిమిగతా 2లో...



# మిల్లర్ల బకాయిలు వసూలు చేయాల్సిందే

**దానికోసం విధివిధానాల రూపకల్పన**

**ధాన్యం నిల్వల కోసం (ఐదు నియోజకవర్గాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలు**

**పౌరసరఫరాల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మిగతా 2లో...

## రాజ్యసభను కుదిపేసిన లుంగీవాలా వివాదం

**తనను లుంగీవాలా అని పిలిచారంటూ బీజేపీ ఎంపీపై సీపీఎం ఎంపీ ఫిర్యాదు**

**ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, బ్రిట్టాస్ అబద్ధం చెబుతున్నారని సుస్మితా దేవ్ ఖండన**

**ఒకరిపై మరొకరు హక్కుల ఉల్లంఘన నోటీసులు దాఖలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
రాజ్యసభలో బుధవారం 'లుంగీవాలా' వివాదం తీవ్ర దుమారం రేపింది. తనను ఉద్దేశించి బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్ ఈ పదాన్ని ఉపయోగించారని కేరళకు చెందిన సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.సోమవారం నాడు సభలో తాను ఆదాయపు పన్ను సవరణ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నమిగతా 2లో...

## రూ.2.08 లక్షల కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు ఏకగ్రీవ ఆమోదం




2లో.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి గుడ్‌బై..

**చంద్రశేఖరన్ సంచలన నిర్ణయం..**

**2027 తర్వాత కొనసాగబోనని ప్రకటన**

**ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరి 20తో ముగింపు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి చైర్మన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం టాటా సన్స్ బోర్డుకు తన నిర్ణయాన్ని తెలియజేశారు. ఆయన ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరి 20న ముగియనుంది. అంటే అప్పటివరకు చైర్మన్‌గా కొనసాగుతారు. ఆగస్టు 18న జరగనున్న కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. 2లో...

## ఎల్బీనగర్‌లో విషాదం

**: ఏసీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య**

**విధి నిర్వహణలో ఉన్న జె. సాయి కుమార్ బలవన్మరణం**

**2024 బ్యాచ్‌కు చెందిన అధికారిగా గుర్తింపు**

**ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు**

**పోలీస్ స్టేషన్ ఎదుట మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన**

**హైదరాబాద్ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. మృతుడిని 2024 బ్యాచ్‌కు చెందిన జె. సాయి కుమార్‌గా గుర్తించారు.వివరాల్లోకి వెళ్తే, సాయి కుమార్ ప్రస్తుతం ఈ-కాప్స్ విధుల్లో మిగతా 2లో...



## తెలంగాణ ఇళ్ల సౌకర్యం పెంచండి

**ఇళ్ల కేటాయింపులో రాష్ట్రా నికి ప్రాధాన్యం ఇవ్వండి**

**కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపుమిగతా 2లో...



# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

**సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది**

**అసెంబ్లీకి రాని ఎమ్మెల్యలే అనర్హతను పరిశీలిస్తున్నాం**

**అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు**

**ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి**

**అమరావతి,ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రంమిగతా 2లో...



## నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

**రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా**

**కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి**

**అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి**

**వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్**



2లో.



# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

**గోదావరి జలాల వినియోగంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు**

**ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి నీటిని లిఫ్ట్ చేయాలని సీఎం ఆదేశం**

**కాళేశ్వరం బ్యారేజీల భద్రతపై ఎన్డీఎస్ఏ సూచనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం**

**హైదరాబాద్ ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
గోదావరి నదీ జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటి ఎత్తిపోతల (లిఫ్ట్) ప్రక్రియను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నీటిపారుదల శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో...

# నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

**రాజన్నసిరిసిల్ల,,ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ది పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడస్తూ చెప్తుంటే మనస్సున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు పిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

## ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

మొదటిపేజీ తరువాయి

పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్య్ర ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అయ్యన్న తెలిపారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేందప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఫ్లాట్స్ కేటాయించాలా. అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా మని తెలిపారు. ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునేవారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్ట్‌లు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

మొదటిపేజీ తరువాయి

చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం దిల్లీలో జరిగింది.

## రాజ్యసభను కుదిపేసిన లుంగీవాలా వివాదం

మొదటిపేజీ తరువాయి

సమయంలో, పంచె కట్టుకుని ఉన్న తనను చూసి వెనుక సీటులో కూర్చున్న సుస్మితా దేవ్ పదేపదే 'లుంగీవాలా' అని సంబోధించారని బ్రిట్టాస్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది దక్షిణాది సంస్కృతిని, మలయాళీలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గర్వించదగ్గ భారతీయుడినని, దక్షిణాది వాడినని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలపై సుస్మితా దేవ్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ ఆరోపణలను సుస్మితా దేవ్ తీవ్రంగా ఖండించారు. తాను అసోంకు చెందిన బెంగాలీనని, వివిధ రాష్ట్రాల వస్త్రధారణ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అసత్యాలు చెబుతున్నారని, ఏ విచారణలోనైనా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, మతపరమైన గుర్తింపులపై బ్రిట్టాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆమె కూడా ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు.ఈ వివాదంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కొందరు ఎంపీలు పార్లమెంట్ వెలుపల పంచెకట్టుతో నిరసన తెలిపారు. సభా నాయకుడు జె.పి. నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడాలని సభ్యులను కోరారు. సభ్యులు ఒకరి సాంస్కృతిక సంప్రదాయాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయవద్దని సూచించిన చైర్మన్, ఇరుపక్షాలను తన ఛాంబర్‌కు పిలిచి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. ప్రస్తుతం ఇరుపక్షాలు అందజేసిన హక్కుల ఉల్లంఘన నోటీసులు చైర్మన్ పరిశీలనలో ఉన్నాయి

## గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సిఫార్సుల మేరకు ప్రస్తుతం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో నీటిని నిల్వ చేయడం లేదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలలో కొన్ని లోపాలను గుర్తించినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించగా, ఈ అంశంపై తక్షణమే ఎన్డీఎస్ఏను సంప్రదించాలని సీఎం సూచించారు. దేవాదుల ప్రాజెక్టులో తొమ్మిది పంపుల ద్వారా నీటిని లిఫ్ట్ చేయడం కీలకమని, అక్కడ ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముంపునకు గురయ్యే గ్రామాలు, పెండింగ్ పరిహారం, పునరావాస ప్యాకేజీలపై క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికలు అందజేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన పరిహారం చెల్లిస్తేనే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టులను నింపడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.

గట్టు, గుడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపుపై తగిన అధ్యయనం చేయాలని, గుడెందొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి గుడ్‌బై..

మొదటిపేజీ తరువాయి

చంద్రశేఖరన్ మరో ఐదేళ్ల పదవీకాలానికి కొనసాగింపుపై గతంలో ప్రతిపాదన వచ్చింది. సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లు ఏకగ్రీవంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించాలని సిఫార్సు చేశాయి. టాటా సన్స్ నామినేషన్, రెమ్యునరేషన్ కమిటీ, బోర్డు కూడా ఈ ప్రతిపాదనను సిఫార్సు చేశాయి.అయితే 2026 ఫిబ్రవరి 24న జరిగిన బోర్డు సమావేశంలో ఓ సభ్యుడు ఈ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వలేదు. ఏకాభిప్రాయం లేకపోవడంతో తాను నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు చంద్రశేఖరన్ తెలిపారు. ఆ సమావేశానికి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు దీనిపై నిర్ణయం రాలేదని చెప్పారు.

టాటా షేర్లలో అమ్మకాలుచంద్రశేఖరన్ రాజీనామా వార్త వెలువడటంతో టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. టీసీఎస్ షేరు 4.1 శాతం వరకు పడిపోయింది. టాటా మోటార్స్ 2.8 శాతం క్షీణించింది. గ్రూప్‌లోని కొన్ని షేర్లు 4 శాతం వరకు నష్టపోయాయి.

# ఎల్బీనగర్‌లో విషాదం

మొదటిపేజీ తరువాయి



భాగంగా ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ అయి పనిచేస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో, విధుల్లో ఉన్న ఆయన కార్యాలయంలోని రెస్ట్ రూమ్‌లో బలవన్మరణానికి పాల్పడ్డారు.ఈ విషయాన్ని గమనించిన తోటి సిబ్బంది వెంటనే ఆయన్ను సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కర్మన్‌ఘాట్‌లో తన స్నేహితులతో కలిసి గదిలో నివసిస్తున్న సాయి కుమార్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషాద ఘటనతో పోలీస్ శాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ ఇళ్ల సౌకర్యం పెంచండి

మొదటిపేజీ తరువాయి

పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

# మిల్లర్ల బకాయిలు వసూలు చేయాల్సిందే


మొదటిపేజీ తరువాయి

కలిసి సీఎం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్ల బకాయిలకు అవకాశం ఇచ్చి, తిరిగి ఆ తప్పిదాన్ని తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే బకాయిల వసూళ్లలో కొంత పురోగతి ఉందని, అయితే ప్రతి ధాన్యం గింజకు చెందిన బకాయిని వసూలు చేయాల్సిందేనన్నారు. వసూళ్లకు సంబంధించి విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత నివేదికను మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మొండి బకాయిదారులుగా మారిన మిల్లర్లకు కేటాయించే ధాన్యాన్ని మహిళా సంఘాలకు కేటాయించి మిల్లింగ్ బాధ్యతలను ఆయా సంఘాలకే అప్పగిస్తామని తెలిపారు.

ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ధాన్యం భారీగా వచ్చే నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని ఆదేశించారు. వాటి నిర్మాణాలకు స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ ) ఆధ్వర్యంలో నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీబీ గ్రామ్‌జీలో ఫ్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్న నేపథ్యంలో విశాలమైన ఫ్లాట్‌పాంలు నిర్మించటంతోపాటు జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రయివేటు గోదాములు, ధాన్యం నిల్వలకు ఉపయోపపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి లీజుకు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, పౌరసరఫరాల సంస్థ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సౌత్ ఇండియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అధ్యక్షతన 20వ ఎస్ఐపీబీ సమావేశం...

**అమరావతిఆగస్టు 12 (జర్నలిస్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో భారీ పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదముద్ర లభించింది. పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడులకు బోర్డు ఏకగ్రీవంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 21,627 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



### 20వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల పూర్తి వివరాలు::

1. ఓకెయిర్ గ్రీన్ ఫ్యూయెల్స్: కర్నూలు జిల్లా, రూ.616 కోట్లు, 130 ఉద్యోగాలు
2. జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్: కర్నూలు జిల్లా, రూ.1533 కోట్లు, 250 ఉద్యోగాలు
3. ఎఫ్ పీఈఎల్ రవ్వేద పవర్: విజయనగరం జిల్లా, రూ.480 కోట్లు, 275 ఉద్యోగాలు
4. వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్: కాకినాడ జిల్లా, రూ.15,000 కోట్లు, 1500 ఉద్యోగాలు
5. ఆరాధ్యా బయోగ్యాస్: కర్నూలు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
6. ఉషోదయా బయోగ్యాస్: నెల్లూరు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
7. డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియా: విశాఖపట్నం, రూ.58,743 కోట్లు, 1250 ఉద్యోగాలు
8. మునోత్ లీథియం బ్యాటరీ లిమిటెడ్: తిరుపతి జిల్లా, రూ.500 కోట్లు, 240 ఉద్యోగాలు
9. ఏఐఎల్ డిక్సన్ ఇండియా లిమిటెడ్: కడప జిల్లా (కొప్పర్తి), రూ.450 కోట్లు, 7000 ఉద్యోగాలు
10. రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్: అనకాపల్లి జిల్లా, రూ.85,200 కోట్లు, 1880 ఉద్యోగాలు
11. ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్: విశాఖ జిల్లా, రూ.31,387 కోట్లు, 1000 ఉద్యోగాలు
12. సీఆర్ఆర్ హాస్పిటాలిటీ ఎల్ఎల్‌పీ: తిరుపతి జిల్లా, రూ.192.02 కోట్లు, 200 ఉద్యోగాలు
13. ఆర్కే 2 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: తిరుపతి జిల్లా, రూ.150 కోట్లు, 150 ఉద్యోగాలు
14. సన్ రైజ్ హోటల్స్ ఇండియా లిమిటెడ్: కాకినాడ జిల్లా, రూ.54 కోట్లు, 75 ఉద్యోగాలు
15. జెఎస్పీ హోటల్స్, రిసార్ట్స్ ఎల్‌ఎల్‌పీ: కృష్ణా జిల్లా, రూ.63.79 కోట్లు, 100 ఉద్యోగాలు
16. పావులూరి హోటల్స్: తిరుపతి జిల్లా, రూ.58.74 కోట్లు, 150 ఉద్యోగాలు
17. అగస్త్యా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.7799.96 కోట్లు, 1000 ఉద్యోగాలు
18. అక్షత్ గ్రీన్ టెక్ లిమిటెడ్: విశాఖపట్నం జిల్లా, రూ.1600 కోట్లు, 750 ఉద్యోగాలు
19. కోరమాండల్ ఇంటర్నేషనల్: శ్రీకాకుళం జిల్లా (మూలపేట), రూ.2125 కోట్లు, 400 ఉద్యోగాలు
20. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్: చిత్తూరు జిల్లా (కుప్పం), రూ.880 కోట్లు, 447 ఉద్యోగాలు
21. ఎస్ట్రేలా లాజిస్టిక్స్: విశాఖపట్నం జిల్లా, రూ.90 కోట్లు, 100 ఉద్యోగాలు
22. గణేష్ సాయి మౌనిష స్టీల్ వైర్స్: విజయనగరం జిల్లా, రూ.66 కోట్లు, 120 ఉద్యోగాలు
23. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: నెల్లూరు జిల్లా (మనుబోలు), రూ.500 కోట్లు, 2000 ఉద్యోగాలు
24. జయాదిత్యా ఆగ్రో లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.300 కోట్లు, 350 ఉద్యోగాలు
25. ప్రిసోల్ ఆగ్రో ఇండస్ట్రీస్: నెల్లూరు జిల్లా, రూ.330.71 కోట్లు, 1110 ఉద్యోగాలు

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
గురువారం13 ఆగస్టు 2026

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జిల్లా సహకార అధికారిని ప్రభుత్వానికి అప్పగింత.



**బయ్యారం/,ఆగస్టు 12.(జర్నలిస్ట్ వార్త)** జిల్లా సహకార అధికారి ఎ.విజయ కుమారి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం,జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించడంలో విఫలమవడం,ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం,పరిపాలనా విషయాలలో పదేపదే విధానపరమైన లోపాలు చేసి జిల్లా యంత్రాంగానికి ఇబ్బందులకు గురిచేసి ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు ఆటంకం కలిగించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, ముఖ్యమైన పరిపాలనా విషయాలను జిల్లా యంత్రాంగానికి తెలియజేయకపోవడం,అవసరమైన చోట ముందస్తు అనుమతి పొందకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం,తన అధికార విధులను నిర్వర్తించడంలో పదేపదే విధానపరమైన లోపాలు చేయడం వంటి కారణాల వల్ల జిల్లా సహకార అధికారి విజయ కుమారి సేవలను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాలు జారిచేశారు.తదుపరి తగిన అధికారిని నియమించవలసిందిగా ఉన్నత అధికారులను కోరడమైనదని తెలిపారు.

## జగ్గుతండాలో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన.

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**





**బయ్యారం/,ఆగస్టు 12.(జర్నలిస్ట్ వార్త)**బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలో సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఆరుతడి పంటలు,ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మండల వ్యవసాయ అధికారి కే.రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరి సాగు చేస్తున్న ప్రాంతాలను సందర్శించి ఎల్నినో ప్రభావం వల్ల అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు అయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.అనంతరం కూరగాయల సాగు చేస్తున్న రైతు పొలాన్ని సందర్శించారు.అక్కడ బెండ,మిరప,మునగ పంటలను సాగు చేస్తున్న తీరును పరిశీలించారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ కూరగాయలు, పప్పుధాన్యాలు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,విస్తరణ అధికారి రెడ్యానాయక్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 13 డిస్క్ బెంచీల విరాళం

**రూ.50 వేలకుపైగా విలువైన సామగ్రి అందజేత**





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** నారాయణగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చందా రమేష్, శోభారాణి దంపతులు రూ.50 వేలకుపైగా విలువైన 13 డిస్క్ బెంచీలను విరాళంగా అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండీ గఫార్ సూచన మేరకు పేద విద్యార్థుల సౌకర్యార్థం ఈ విరాళాన్ని అందించారు. బెంచీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.ఎన్.ఉమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందుతున్న తీరు అభినందనీయమన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు దాత దంపతులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

**60 ఏళ్లు నిండిన వారికి పింఛన్ ప్రకటించాలి**



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త);** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో కార్మికుల సంక్షేమంపై హామీలు ఇచ్చే పాలకులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదని విమర్శించారు. చట్టసభల్లో కార్మికుల సమస్యలపై గళమెత్తే నాయకులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, నేతన్నల మాదిరిగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.భారీ భవనాలు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు, ఇతర నిర్మాణాలు చేపడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులకు సామాజిక భద్రత లేకపోవడం దురదృష్టకరమన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం ప్రకటించనున్న సంక్షేమ పథకాల్లో 60 ఏళ్లు నిండిన అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్లస్వామి, రాష్ట్ర కోశాధికారి రసమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు తుడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు నాగుర్ల పరామర్శ



**ఎల్కతుర్తి/ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)** ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు బుధవారం ఆయనను పరామర్శించారు. ఎల్కతుర్తిలోని సంతాజి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.నాగుర్ల వెంట ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి, ప్రముఖ వ్యాపారవేత్త కౌడగాని రాంబాబు, నాయకులు హింగె భాస్కర్, జూపాక భాస్కర్, శంకర్, రాములు, శివాజీ తదితరులు ఉన్నారు.

## బయ్యారంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.




**బయ్యారం/,ఆగస్టు 12.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం మేజర్ గ్రామపంచాయతిలో పసునూరి యాకయ్య ప్రగతి సేవ సమితి, శంకర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ప్రారంభించారు.కంటి వైద్య నిపుణులు ఎస్ కే.ఉస్కాన్ రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కో ఆర్డినేటర్ ఎస్ కే రషీదా,ఉప సర్పంచ్ ఏనుగుల ఉమా,పంచాయతీ సెక్రటరీ రాంబాబు,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కడియం శ్రీహరి


**మల్లక్‌పల్లిలో కొమురయ్య, యాదమ్మ కుటుంబాలకు ఆర్థిక సాయం**



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** మండలంలోని మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన తాటికాయల కొమురయ్య (80), ఇల్లందుల యాదమ్మ (62) మృతిచెందడంతో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల భౌతికకాయాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.
కార్యక్రమంలో సర్పంచ్ గిన్నారపు లత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, సాగునీరు కరువు

**కూటమి ప్రభుత్వం విఫలమైందని ధర్మాన కృష్ణదాస్ విమర్శ**




**నరసన్నపేట/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో, చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. నరసన్నపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వంశధార నీరు చివరి ఆయకట్టు ప్రాంతాలకు చేరకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అన్నదాతల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.తక్షణమే చివరి ఆయకట్టు వరకు సాగునీటిని విడుదల చేయడంతోపాటు రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగినాయుడు, కేసీహెచ్ గుప్తా, బురల్లి శంకర్‌రావు, దండి జయప్రకాష్, సురంగి నర్సింగరావు, పాగోటి రాజారావు, దుల్ల రమణ, మానేం శివ, నేతింటి రాజేశ్వరరావు, పంచిరెడ్డి శివ, పాగోటి గోవింద, కోటిపల్లి శ్రీనివాస్, తోట భార్గవ్, బగ్గు సతీష్, పొట్నూరు పృథ్వీరాజ్, బాన్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ తదుపరి దశకు సిద్ధం

**17న ముసాయిదా.. అక్టోబరు 19న తుది జాబితా**





**ఖమ్మం/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా జిల్లాలో తొలి దశ పూర్తయిందని కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. తదుపరి దశకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.జిల్లాలో 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, 43,131 మంది మ్యాపింగ్ కాలేదని తెలిపారు. ఎస్ఐఆర్ డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తించామని, వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అవసరమైన సవరణలు చేస్తామన్నారు.1,57,854 మంది ఫారాలను తిరిగి సమర్పించలేదని, వీరిలో 33,380 మంది మరణించినవారు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1.01 లక్షల మంది ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లినట్లు క్షేత్రస్థాయి విచారణలో గుర్తించామని చెప్పారు.
ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని, అదే రోజు నుంచి సెప్టెంబరు 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబరు 19న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

# జంతర్‌మంతర్ ధర్నాకు కేంద్రం స్పందన

**టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం -ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార, ప్రసార శాఖ లేఖ**

**హైదరాబాద్/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త);**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జూలై 27న నిర్వహించిన ధర్నాపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ధర్నా అనంతరం ప్రధానమంత్రి కార్యాలయానికి సమర్పించిన వినతిపత్రంపై చర్యలు ప్రారంభమయ్యాయి.అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే చార్జీల్లో 50 శాతం రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, స్వతంత్ర జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టం పునరుద్ధరణ, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు సామాజిక భద్రత, కొత్త వేతన బోర్డు ఏర్పాటు, జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ వినతిపై పీఎంఓపీజీ/డి/2026/0139147 నంబర్‌తో జూలై 28న ఫిర్యాదు నమోదైంది. సంబంధిత అంశాల పరిశీలన కోసం మీడియా యూనిట్ సెల్1కు ఫిర్యాదును బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో పేర్కొన్నారు.

**ప్రెస్ కౌన్సిల్‌కు లేఖ**

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదును ప్రస్తావిస్తూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ నెల 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శికి లేఖ రాసింది. జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.
రైల్వే రాయితీ అంశంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పందించి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాసినట్లు టీడబ్ల్యూజేఎఫ్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

# కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పథకాల అమలు.. రైతు కుంటల పనుల పరిశీలన**



**మహబూబాబాద్/ఆగస్టు 12(జర్నలిస్ట్ వార్త);**సంక్షేమ పథకాల అమలులో అర్హులకు ప్రాధాన్యమివ్వాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
సమీకృత జీవిక యోజన పథకం అమలును పరిశీలించిన కలెక్టర్.. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో 10 రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్ కిట్లను 752 మంది లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన పంటలు పండించాలని సూచించారు. విత్తనాలు వేసిన విధానాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**రైతు కుంటల పనులపై ఆరా**

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఫార్మ్ పాండ్ (రైతు కుంటల) పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అర్హులకు పింఛన్లు అందాలి**

వివిధ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించిన కలెక్టర్.. అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ తీరును కూడా పరిశీలించారు.

**కేజీబీవీలో తనిఖీ**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా



తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, వసతి, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.
కార్యక్రమంలో డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రాజు, ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియాన్న, తహసీల్దార్ బాలకృష్ణ, ఎంపీడీవో వైష్ణవి, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఎలుకల స్వైరవిహారం

## ఎలుకల కాటుకు ఆరుగురు విద్యార్థినులు గాయాలు

**పెనుబల్లి/ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):** అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల హాస్టల్‌లో ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి వేళ నిద్రిస్తున్న ఆరుగురు విద్యార్థినులను ఎలుకలు కరవడంతో గాయాలయ్యాయి. దీంతో విద్యార్థినులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. గాయపడిన వారిని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు చికిత్స అందించి అవసరమైన టీకాలు వేశారు.





**చర్యలేవీ లేవంటూ ఆరోపణలు**

హాస్టల్‌లో కొంతకాలంగా ఎలుకల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విద్యార్థినులు వాపోయినట్లు సమాచారం. హాస్టల్‌లో పారిశుధ్య లోపం, పరిసరాల్లో అపరిశుభ్రత కారణంగానే ఎలుకల సంచారం పెరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినులు ఇళ్ల నుంచి స్నాక్స్, ఇతర ఆహార పదార్థాలు తీసుకురావడం వల్లే ఎలుకలు వస్తున్నాయని కొందరు సిబ్బంది పేర్కొన్నట్లు తెలిసింది. కారణాలు ఏవైనా విద్యార్థినుల భద్రతకు ముప్పు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**హాస్టల్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్**

ఘటనపై సమాచారం అందుకున్న కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ హాస్టల్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి ఎలుకల కాటు ఘటన వివరాలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో పారిశుధ్యం, ఆహార పదార్థాల నిల్వ, ఎలుకల నియంత్రణపై అధికారులను ఆరా తీశారు. సమస్యలను గుర్తించి నాలుగు రోజుల్లోగా అవసరమైన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసినట్లు తెలిసింది.

# విద్యాభివృద్ధికి పంచాయతీ సహకారం

## విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేసిన సర్పంచ్ మాచర్ల జ్యోతి

**ధర్మసాగర్,/హనుమకొండ బ్యూరోఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ సహకారం అందిస్తుందని సర్పంచ్ జ్యోతి ఎలియా అన్నారు. బుధవారం జడ్పీహెచ్‌ఎస్ బాలుర ధర్మసాగర్‌ను సందర్శించిన ఆమె విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫారాలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతులు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. దెబ్బతిన్న కాంపౌండ్ వాల్‌ను మరమ్మతు చేయడంతోపాటు పాఠశాల పశ్చిమ వైపున ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేయాలని ప్రధానోపాధ్యాయుడు కె.బి.ధర్మప్రకాష్ కోరారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.





అనంతరం అసెంబ్లీలో విద్యార్థులను ఉద్దేశించి జ్యోతి ఎలియా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామపంచాయతీ సమష్టిగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**(ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త):** క్యాతంపల్లి గ్రామ పరిధిలోని శ్రీ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన వనమహోత్సవంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. 86 రకాల సర్పదోష నివారణ పూజలు ఇక్కడ నిర్వహించడం ఆలయ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. కేశవనగర్ నుంచి ఆలయం మీదుగా పెద్దపెండ్యాల వరకు రోడ్డు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





వనమహోత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచులు, ఆలయ అర్చకులు, మండల నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 75 మీటర్ల జెండాతో హర్ ఘర్ తిరంగా

## కేసముద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కేసముద్రం/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** దేశభక్తి నినాదాలతో కేసముద్రం మండల కేంద్రం మార్మోగింది. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రాంగణం నుంచి ర్యాలీ ప్రారంభమైంది.



ఆకట్టుకున్న భారీ జెండార్యాలీలో 75 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, యువత, పార్టీ శ్రేణులు జెండాను చేతబూని వందేమాతరం నినాదాలతో ముందుకు సాగారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మీదుగా కేసముద్రం ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగింది. జాతీయ జెండా విశిష్టతను చాటుతూ నిర్వహించిన ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి జాతీయ జెండా ప్రతీక అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలంతా జాతీయ జెండా నీడలో ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరంగా మండల కన్వీనర్ గడ్డం అశోక్, జిల్లా హర్ ఘర్ తిరంగా కన్వీనర్ ధార హిందూ భారతి, జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఓలం శ్రీనివాస్, బోగోజు నాగేశ్వరచారి, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, ఐత సారయ్య, పూర్ణకంటి భాస్కర్, వెలిశాల సవీన్, భూక్య విజయ్, చంద్రకళ, గాంతి వెంకట్‌రెడ్డి, బానోతు రాము, జుజ్జూరు వీరభద్రచారి, బానోతు రమేష్, సంపత్, చలగోల వెంకటేష్, మూడవత్ అశోక్, వాంగుడోత్ నరేష్, వెలుపుల ఐలయ్య, అనిల్, కుమార్, బానోత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



# గ్రామసభలో అభివృద్ధిపై చర్చ

**హుజూరాబాద్/ ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)**హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అన్నాడి మాధవిరవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు. కొత్తగా చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకునే వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఈ నెల 18లోగా గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్, కార్యదర్శి సూచించారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, బాలలు, మహిళల సమస్యలు, రహదారులు తదితర అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను తీసుకున్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ కాశిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బుర్ర విజయ్‌కుమార్, ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్ బానాల శ్రీనివాస్‌రెడ్డి, బిల్ కలెక్టర్ కొండా అశోక్, కారోబార్ పొద్దుటూరి మధుకర్‌రెడ్డి, యూత్ నాయకుడు మిడిదొడ్డి రాజు, పాలకవర్గ సభ్యులు, ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం

**జలుమూరు/ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)** యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బగ్గు అర్చన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జలుమూరు మండలం చల్లవానిపేటలోని వంశధార డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ కంపెనీలే గ్రామీణ ప్రాంతాలకు వచ్చి యువతను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగం చిన్నదని, జీతం తక్కువని, దూర ప్రాంతమని వెనకడుగు వేయకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాలకు పదును పెడితే ఉన్నత అవకాశాలు సొంతమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శాంతారావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు నివాళి

## విద్యుత్ తీగలు తగిలి నవీన్‌నాయక్ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతిచెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్‌నాయక్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. సింగరేణి మండలంలోని వెంకిట్యాతండాలో బుధవారం నవీన్ అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్‌సింగ్‌తో పాటు అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు నవీన్‌భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. నవీన్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



# 51వ బూత్ బీఎల్‌ఏగా రషీద్ ఖాన్ సేవలు

## ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి

**కేసముద్రం/ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 51వ బూత్ కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏగా ఎండీ రషీద్ ఖాన్ తన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేశారు. బూత్ లెవెల్ అధికారితో సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా ముగించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రషీద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీఎల్‌ఏ బాధ్యతలు అప్పగించిన మాజీ కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు నమ్మకాన్ని నిలబెట్టుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆయన సూచనలు, మార్గదర్శకత్వంతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీకి, నాయకత్వానికి అంకితభావంతో పనిచేశానని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన బూత్ లెవెల్ అధికారి, అధికారులు, స్థానికులకు రషీద్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అల్లం నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

## అధికారులు, సిబ్బంది, ప్రజల సమష్టి కృషి



**కేసముద్రం/ ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను కేసముద్రంలో విజయవంతంగా పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి కృషి కీలకమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన సందర్భంగా బీఎల్‌ఏ, బీఎల్‌ఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయం, సహకారంతోనే ప్రక్రియను వేగంగా, సజావుగా పూర్తి చేయగలిగామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బానోత్ అరుణకుమారి, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు గూగులోత్ వీరునాయక్, భూమటి పురుషోత్తంరావు, రేణుకుంట్ల సుధాకర్, అంగన్‌వాడీ టీచర్ రాజమణి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా వేం ట్రస్ట్

### ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**కేసముద్రం/ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)**విద్యార్థుల విద్యాభివృద్ధికి 'వేం చారిటబుల్ ట్రస్ట్' అందిస్తున్న సేవలు అభినందనీయమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమానికి గంట సంజీవరెడ్డితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అల్లం రామ నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు రావుల మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి, విద్యార్థుల అభ్యున్నతికి ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన




**సత్తుపల్లి/ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):** విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, చిన్ననాటి నుంచే పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్యులు సూచించారు. న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం, విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం సహకారంతో బుధవారం విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించింది.డాక్టర్ సురేష్ రామాల జ్వరం, జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిశుభ్రత, పోషకాహారం, తగినంత నిద్ర ఆరోగ్యానికి ఎంతగానో అవసరమన్నారు. డాక్టర్ ముద్దిశెట్టి ఉమేష్ చెవి, ముక్కు, గొంతు సమస్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ భీమిరెడ్డి లహరి 8, 9, 10వ తరగతి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, యుక్తవయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని వైద్యులు సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. "మంచి ఆరోగ్యం.. మంచి విద్య.. మంచి సంస్కారం.. ఇవే ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు" అని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యూ స్టార్ ఫౌండేషన్, న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందాన్ని పాఠశాల యాజమాన్యం తరఫున నాగేశ్వరరావు, సత్యనారాయణ సత్కరించారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ.3.85 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు

**హసన్‌పర్తి/ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)**




ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం 56వ డివిజన్‌లో పర్యటించిన ఆయన వివేకనగర్, జవహర్‌కాలనీ, పరిమళకాలనీ, శ్రీ సాయినగర్‌లో రూ.3.85 కోట్లతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. ప్రతి డివిజన్ రూపురేఖలు మార్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు.

అనంతరం గోపాలపురం జంక్షన్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు కాలనీవాసులు కోరిన మేరకు రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంకా హరిబాబు, మార్కెట్ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దూలం సదానందం, నాయకులు చింత రమేష్, మత్రి ప్రభాకర్, దూలం పరమేష్, చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, నలుబాల దామోదర్, చిప్ప ప్రభాకర్, బోనగాని రాంప్రసాద్, మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, పల్లకొండ సరోజన, గుగులోతు స్వరూప, యువజన నాయకులు లావుడియా రవినాయక్, పాలకొండ విజయ్‌సూర్య, ఇమ్మడి రాజీవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైదం లక్ష్మయ్య మృతికి నమీండ్ల నివాళి





**హసన్‌పర్తి/ ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)** ఖిలా వరంగల్‌కు చెందిన మైదం వీరస్వామి తండ్రి మైదం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమీండ్ల శ్రీనివాస్ బుధవారం ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని నమీండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ నాయిని సదానందం, రేణుకుంట్ల దుర్గాప్రసాద్, పాశం దేవయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు బంపర్ ఆఫర్.. నేడు మినీ జాబ్‌మేళా

### 110 ఉద్యోగాలు.. గరిష్ఠ వేతనం రూ.22 వేలు -ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంటర్ అర్హత

**మహబూబాబాద్/ ఆగస్టు 12( జర్నలిస్ట్ వార్త)**

సొంత జిల్లాలోనే ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లా కేంద్రంలో ఈ నెల 13న (గురువారం) మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత తెలిపారు. ఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏటీసీ సెంటర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.క్వెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థల్లో అసెంబ్లీ, ప్రొడక్షన్, క్యూసీ, మెయింటెనెన్స్ విభాగాల్లో మొత్తం 110 ట్రైనీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంటర్ విద్యార్హత కలిగిన 18 నుంచి 30 ఏళ్లలోపు అభ్యర్థులు ఆయా పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి సంస్థను బట్టి రూ.15 వేల నుంచి



రూ.22 వేల వరకు వేతనం లభించనుంది. కొన్ని సంస్థలు ఉచిత రవాణా, స్నాక్స్, సబ్సిడీ భోజనం వంటి సౌకర్యాలు కల్పించనున్నాయి.

**కంపెనీలు.. ఖాళీలు**

కియా ఇండియా, పెనుకొండలో పురుషులకు 40 పోస్టులు, పిట్టి ట్రైన్ మోటార్స్, హైదరాబాద్‌లో పురుషులకు 20 పోస్టులు ఉన్నాయి. ష్నైడర్ ఎలక్ట్రిక్, హైదరాబాద్‌లో మహిళలు, పురుషులకు 15 పోస్టులు, ఏథర్ ఎనర్జీ, బెంగళూరులో మహిళలు, పురుషులకు 15 పోస్టులు, హైదరాబాద్‌లోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థలో మహిళలకు 20 పోస్టులు ఉన్నాయి. కియా ఇండియాలో డిప్లొమా/బీటెక్, పిట్టి ట్రైన్ మోటార్స్‌లో ఐటీఐ/డిప్లొమా, ష్నైడర్‌లో ఇంటర్/ఐటీఐ/డిప్లొమా, ఏథర్‌లో ఇంటర్/డిప్లొమా/ డిగ్రీ, ఎలక్ట్రానిక్స్ సంస్థలో ఇంటర్/ ఐటీఐ/డిగ్రీ అర్హతగా నిర్ణయించారు.అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత పత్రాలు, రెజ్యూమ్‌తో గురువారం ఉదయం జాబ్‌మేళాకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**జమ్మికుంట/ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త)**ఉద్యోగ, ఉపాధ్యాయ రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో జమ్మికుంట తహసీల్దార్‌కు బుధవారం మెమోరాండం సమర్పించారు. రెండో దశ నిరసన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల అధ్యక్షుడు వేణుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను ఎలాంటి పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.సదానందం, సీనియర్ నాయకులు ఎం.శ్రీనివాస్, పి.రాజు, పి.విజేందర్‌రెడ్డి, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలి

### ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ఉద్యమం ఉధృతం చేస్తాం

**జమ్మికుంట/ఆగస్టు 12 (జర్నలిస్ వార్త):** కొత్తగా తీసుకురానున్న ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కుమార్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా



ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలను కలుపుకొని అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఐక్య వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని పార్టీల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులను కలుపుకొని ఐక్య కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ప్రతినిధి బృందంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రికి వినతిపత్రం సమర్పిస్తామని పుల్లూరి కుమార్ మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాల్సిందే


### సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి -తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ధర్నా

**ఎల్కతుర్తి/ఆగస్టు 12 (జర్నలిస్ట్ వార్త):** ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకుడు మట్టెల వెంకటయ్య మాట్లాడుతూ..ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్




విధానం ఉద్యోగుల భవిష్యత్‌కు భద్రత లేకుండా చేస్తోందని, తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోకపోతే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు.కార్యక్రమంలో టీపీటీఎఫ్, డీటీఎఫ్, యూటీఎఫ్, పీఎస్‌హెచ్‌ఎఫ్ తదితర సంఘాల నాయకులు పాలకుర్తి సదానందం, సారయ్య, మట్టెల వెంకటయ్య, గై సంపత్, ఇప్పలపల్లి కుమారస్వామి, మూల హర్షవర్ధన్‌రెడ్డి, పుష్పలత, ప్రేమలత, జబీన్, స్వర్ణకుమారి, రవీందర్‌రావు, చంద్రప్రకాష్, చిదురాల భాస్కర్, వైద్యుల రమణారెడ్డి, చంద్రశేఖర్, కట్టంగూరి శ్రీనివాసరెడ్డి, గిరిమల్ల వెంకటస్వామి, ఉమ్లా నాయక్, వీరాచారి, దగ్గు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ టియూ బయ్యారం మండల అధ్యక్ష,కార్యదర్శులుగా మోహన్ నాయక్,శ్రీనివాస్.





**బయ్యారం,ఆగస్టు 12.(జర్నలిస్ట్ వార్త)**పీఆర్ టియూ టీఎస్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జడ్పీఎచ్ఎస్ పాఠశాలలో గుగులోత్ మోహన్ నాయక్ అధ్యక్షత సమావేశాన్ని ఏర్పాటు చేశారు.పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బయ్యారం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పీఆర్ టియూ బయ్యారం మండల నూతన అధ్యక్షుడిగా మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా నీలం శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షులు భూక్యా రవి,మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు సునీత,ఉపాధ్యక్షులు రామారావు,మహిళ ఉపాధ్యక్షురాలు శ్రీ లక్ష్మి,కార్యదర్శిహేమాచల శ్రీ రామ్,మహిళా కార్యదర్శి నీలిమాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.317 జీవో బాధితులకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.సీపీఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగారాష్ట్ర అసోషియట్ అధ్యక్షుడు హల్యా నాయక్,గార్ల మండల అధ్యక్షులు రమేష్,కార్యదర్శి మహమూద్,మరిపెడ కార్యదర్శి మహేష్ గౌడ్ హాజరయ్యారు.

# మద్యం అమ్మకాల్లో దందా!



**కారేపల్లి/ఆగస్టు12 (జర్నలిస్ట్ వార్త):** మండలంలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తుండగా, మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నెలరోజులుగా పలు బ్రాండ్ల క్వార్టర్ బాటిళ్ల ధరలు రూ.20 నుంచి రూ.70 వరకు పెంచి విక్రయిస్తున్నారని, బీర్లను సైతం అధిక ధరలకు అమ్ముతున్నారని చెబుతున్నారు. దీంతో మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బెల్ట్‌షాపుల జోరు.. అధికారుల మౌనం!**

మండలంలోని పలు గ్రామాల్లో ప్రతి వీధికి బెల్ట్‌షాపులు దర్శనమిస్తున్నా అబ్కారీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా రూ.10 వేలకు పైగా మద్యం కొనుగోలు చేస్తే ఇంటికే సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు, అక్రమ బెల్ట్‌షాపులపై జిల్లా కలెక్టర్, అబ్కారీ ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్నేహం పేరుతో మోసం వద్దు!

స్నేహం అంటే కష్టంలో తోడుండటం. సంతోషంలో పంచుకోవడం. తప్పు చేస్తే మందలించడం.. మంచి దారిలో నడిపించడం. కానీ నేటి రోజుల్లో కొందరు అవసరాల కోసం స్నేహం చేస్తున్నారు. అవసరం ఉన్నంతవరకే దగ్గరగా ఉంటూ, పని పూర్తయిన తర్వాత ముఖం చాటేస్తున్నారు. అలాంటి అబద్ధపు స్నేహం వల్ల చివరకు నష్టపోయేది మనమే. మోసం చేసేవారితో దూరంగా ఉండటం మంచిది. నమ్మించి మోసం చేసే వారితో స్నేహం చేయడం మరింత ప్రమాదకరం. మాటల్లో తియ్యగా ఉంటూ.. మనసులో స్వార్థం పెట్టుకునే వ్యక్తులను గుర్తించడం అంత సులభం కాదు. అందుకే ఒకరి మాటలను కాకుండా వారి ప్రవర్తనను గమనించాలి.

నిజమైన స్నేహితుడు మన బలహీనతలను ఉపయోగించుకోడు. మనం తప్పు చేస్తే చప్పట్లు కొట్టడు. అవసరమైనప్పుడు హెచ్చరిస్తాడు. కష్టాల్లో వదిలిపెట్టడు. మన ఎదుగుదలను చూసి అసూయపడకుండా సంతోషిస్తాడు. అలాంటి స్నేహమే జీవితానికి విలువైన ఆస్తి.

అవసరం కోసం దగ్గరయ్యే వారు అవసరం తీరగానే దూరమవుతారు. అలాంటి వారిని



స్నేహితులుగా భావించి మన వ్యక్తిగత విషయాలు, ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ సమస్యలు పంచుకోవడం మంచిది కాదు. ఒకసారి నమ్మకం దెబ్బతింటే ఆ గాయం మానడానికి చాలా సమయం పడుతుంది.

అందుకే స్నేహితులను ఎంచుకునే విషయంలో తొందరపడకూడదు. మనతో ఉన్నవారు మనల్ని మంచి దారిలో నడిపిస్తున్నారా? మన భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారా? లేక తమ అవసరాల కోసం మాత్రమే దగ్గరవుతున్నారా? అనే విషయాన్ని ఆలోచించాలి.

స్నేహం ఎక్కువ మందితో ఉండాల్సిన అవసరం లేదు.. నిజాయితీగా ఉండే కొద్దిమందితో ఉంటే చాలు. నమ్మకాన్ని కాపాడే స్నేహం జీవితానికి బలం. మోసం చేసే స్నేహం జీవితానికి భారం. అందుకే స్నేహం చేసేముందు మనిషిని గుర్తించాలి. మాటలను కాదు. మనసును చూడాలి. అవసరాన్ని కాదు. నిజాయితీని చూడాలి. ఎవరిని స్నేహితుడిగా ఎంచుకుంటామో అదే మన భవిష్యత్తులో మన ప్రయాణాన్ని నిర్ణయిస్తుంది.



జర్నలిస్ట్ వార్త న్యూస్ పేపర్ సీఈవో, ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ బిర్రు కరుణాకర్

# గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం.

**బయ్యారం/,ఆగస్టు 12.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిషేధిత గుడుంబా,నల్లబెల్లం ఉన్నదనే నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ ప్రశాంత్ బాబు తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ఇండ్ల సముదాయలు,వ్యవసాయ సముదాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా 25 కేజీల నల్ల బెల్లం,3కేజీల పటిక,8 లీటర్ల సారా,200లీటర్ల బెల్లం పానకం పట్టుకున్నారు.ఇట్టి దాడుల్లో బాధ్యులైన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి తహసిల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు.ఆకస్మిక తనిఖీలు చేపట్టి సంఘ విద్రోహ శక్తులపై కటినంగా వ్యవహరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ పాపారావు,పోలీస్ సిబ్బంది సారంగపాణి,మోహన్,సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# ఆర్ఎంపీలకు అండ ఎప్పుడో?

**గ్రామీణ వైద్యంలో కీలక పాత్ర.. సంక్షేమంలో మాత్రం శూన్యం**

**-50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్.. నిబంధనలతో అధికారిక గుర్తింపు ఇవ్వాలి**

**శిక్షణ, సామాజిక భద్రతతోపాటు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతో అనుసంధానం చేయాలి**

**-30 ఏళ్ల అనుభవంతో ఆర్ఎంపీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తున్న మాసాని గోపాల్**

**వరంగల్ బ్యూరో/ఆగస్టు 12(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ దశాబ్దాలుగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారిందని ఆర్ఎంపీల జిల్లా నాయకుడు, వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అధికార ప్రతినిధి మాసాని గోపాల్ అన్నారు. గ్రామీణ ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండే ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం గుర్తించడంతోపాటు వారి సంక్షేమానికి ప్రత్యేక విధానం రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 50 ఏళ్లు నిండిన ఆర్ఎంపీలకు పెన్షన్ కల్పించాలని, నిబంధనలకు లోబడి అధికారిక గుర్తింపు ఇవ్వాలని, అవసరమైన శిక్షణ అందించి ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతో సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు.

### మూడు దశాబ్దాల అనుభవం..

ఆర్ఎంపీల సమస్యలను తాను కేవలం నాయకుడిగా కాకుండా మూడు దశాబ్దాల అనుభవంతో చెబుతున్నానని మాసాని గోపాల్ తెలిపారు. 1992 నుంచి 2013 వరకు వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామంలో ఆర్ఎంపీ, పీఎంపీగా సేవలందించానన్నారు. వర్ధన్నపేట మండల ఆర్ఎంపీల మొట్టమొదటి కార్యదర్శిగా, అనంతరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం పర్వతగిరి మండలంలోని తన స్వగ్రామమైన ఎనిగల్‌లో ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్నానని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఎన్నో సంవత్సరాలు పనిచేశానని, ఈ క్రమంలో ఆర్ఎంపీల సమస్యలను దగ్గరగా చూశానని చెప్పారు. వృత్తిపరమైన ఇబ్బందులతోపాటు వయసు పెరిగిన తర్వాత ఆర్థిక భద్రత లేకపోవడం వంటి సమస్యలు ఆర్ఎంపీలను వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యానికి అండగా..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి సందర్భంలో ప్రభుత్వ వైద్య సేవలు వెంటనే అందుబాటులోకి రాని పరిస్థితులు ఉంటాయని గోపాల్ అన్నారు. ఇలాంటి సమయంలో స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపీలు ప్రాథమిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ఆసుపత్రికి తరలించే వరకు ప్రాథమిక సేవలు అందించడం ద్వారా గ్రామీణ ప్రజలకు కొంతమేరకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ సేవల నేపథ్యంలో ఆర్ఎంపీలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పిస్తోందన్న ప్రశ్నకు మాత్రం సమాధానం కనిపించడం లేదన్నారు. సేవలు అందిస్తున్నవారికి శిక్షణ, మార్గదర్శకాలు, గుర్తింపు, సామాజిక భద్రత వంటి అంశాలపై స్పష్టమైన విధానం అవసరమని అన్నారు.

ఆర్ఎంపీలకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నప్పటికీ, ఎలాంటి నిబంధనలు లేకుండా వైద్య సేవలు అందించేందుకు అనుమతి ఇవ్వాలని తాము కోరడం లేదని మాసాని గోపాల్ స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూనే ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. ఏ రకమైన ప్రాథమిక సేవలు అందించవచ్చు? ఏ పరిస్థితుల్లో రోగిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి? ఏ విధమైన సేవలు ఆర్ఎంపీల పరిధిలో ఉండాలి? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. నిపుణులతో శిక్షణ ఇప్పించి, నిబంధనలకు అనుగుణంగా పనిచేసే వారికి గుర్తింపు పత్రాలు అందించాలని సూచించారు. దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించిన ఆర్ఎంపీలలో 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని గోపాల్ డిమాండ్ చేశారు. వయసు పెరిగిన తర్వాత ఆదాయం తగ్గిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ప్రత్యేక సామాజిక భద్రతా పథకం రూపొందించాలన్నారు.

ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందించిన వ్యక్తి వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకూడదని అన్నారు. అర్హత, సేవా కాలం వంటి ప్రమాణాలను నిర్ణయించి పెన్షన్ పథకాన్ని అమలు చేయవచ్చని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో ఆర్ఎంపీల సహకారం తీసుకోవచ్చని మాసాని గోపాల్ తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు, ఆరోగ్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన సందర్భాల్లో రోగులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించడం వంటి కార్యక్రమాల్లో నిబంధనలకు అనుగుణంగా వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు ప్రత్యామ్నాయంగా కాకుండా వాటికి సహాయక వ్యవస్థగా ఆర్ఎంపీలను అనుసంధానం చేసే విధానాన్ని రూపొందించాలని అన్నారు. దీంతో గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత వేగంగా చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్ఎంపీల కుటుంబాల సంక్షేమంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టాలని గోపాల్ కోరారు. అర్హత ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని సూచించారు.

జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించాలి

ఆర్ఎంపీల సమస్యలపై జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ఆర్ఎంపీల నుంచి అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు స్వీకరించి సమగ్ర విధానం రూపొందించాలని కోరారు. శిక్షణ, గుర్తింపు, పెన్షన్, కుటుంబ సంక్షేమం, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతో సమన్వయం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రజలకు చేరువగా ఉండే ఆర్ఎంపీల సమస్యను కేవలం వృత్తికి సంబంధించిన అంశంగా చూడకుండా గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో భాగంగా చూడాలని మాసాని కోరారు. ఆర్ఎంపీల సంక్షేమానికి ప్రత్యేక విధానం రూపొందించి, వయసు పైబడిన వారికి సామాజిక భద్రత, అర్హులైన వారికి అధికారిక గుర్తింపు, అవసరమైన శిక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సేవలు తీసుకుంటున్నప్పుడు ఆర్ఎంపీలు గుర్తుకు వస్తారు.సంక్షేమం విషయానికి వస్తే మాత్రం ఎందుకు కనిపించరు? అన్నారు.

మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉన్న ఆర్ఎంపీల సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ప్రజల ఆరోగ్య భద్రతకు భంగం కలగకుండా నిబంధనలు రూపొందించి, సేవల పరిధిని నిర్ణయించి, అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించాలని గోపాల్ డిమాండ్ చేశారు.

### ఆర్ఎంపీ నుంచి ఉద్యమ నాయకుడిగా..

వరంగల్ జిల్లా ఆర్ఎంపీల నాయకుడిగా కొనసాగుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ఉద్యమంలోకి వచ్చినట్లు మాసాని గోపాల్ తెలిపారు. పర్వతగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా, అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించానన్నారు. ప్రస్తుతం మందకృష్ణ మాదిగ సారథ్యంలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలిపారు.



గత మూడు దశాబ్దాలుగా వివిధ మండలాల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యమంలో కొనసాగుతున్నానని చెప్పారు. ఆర్ఎంపీల సమస్యలతోపాటు సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాల్లోనూ తన వంతు పాత్ర పోషిస్తున్నానన్నారు.

### పిలుపు వస్తే ముందువరుసలోనే..

ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల తన నిబద్ధతను మాసాని గోపాల్ మరోసారి స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చినా ఉద్యమం కోసం ముందుండి నిలబడేందుకు సిద్ధంగా ఉన్నాను. ప్రజల హక్కుల కోసం జరిగే పోరాటంలో ముందువరుసలో ఉండి పనిచేస్తాను. ఉద్యమం ఏ దిశగా నడిచినా కార్యకర్తగా నా బాధ్యతను నిర్వర్తిస్తాను అని తెలిపారు.













